ప్రజాశక్తి

మంగళవారం 12 మార్చి 2024 | 8 పేజీలు





ఎన్‌టిఆర్ | కృష్ణా



విజయవాడలో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ఎస్‌బిఐకి నిరసన సెగ

ఎలక్టోరల్ బాండ్లపై బిజెపి, మోడీ వైఖరి పట్ల నేతల ఆగ్రహం

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి : ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించకుండా తొక్కిపడుతున్న కేంద్ర ప్రభుత్వం, ఎస్‌బిఐ యాజమాన్యం వైఖరిని ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యాన సోమవారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లోని పలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లాలోని విజయవాడ రీజనల్ కార్యాలయం వద్ద, మైలవరం, ఎ.కొండూరు, జగ్గయ్యపేట, నున్న, విస్సన్నపేట, తిరువూరు, కృష్ణాజిల్లాలోని మచిలీపట్నం, గన్నవరం, హనుమాన్‌జంక్షన్, ఉయ్యూరు, కంకిపాడు, చల్లపల్లి, బంటుమిల్లి, గుడివాడ, తోట్లవల్లూరు, ఉంగుటూరు, వైఎస్ఆర్ తాడిగడప బ్రాంచ్ కార్యాలయాల వద్ద నిరసన తెలిపారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షతన విజయవాడ రీజనల్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో వేల కోట్ల రూపాయలకు అవినీతికి బిజెపి పూనుకుందని విమర్శించారు. దేశంలోనే ఇది అతిపెద్ద కుంభకోణంగా, దేశానికే మాయని అవినీతి మచ్చగా మిగిలిపోతుందన్నారు. ఎన్నికల్లో కార్పొరేట్ల సొమ్ముతో గద్దెనెక్కి దేశాన్ని, దేశ ప్రజలను తాకట్టు పెట్టే విధానాలకు చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. అవినీతి సొమ్ముతో అటు దేశాన్ని, ఇటు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి, ప్రజలపై భారాలు మోపే బిజెపి, టిడిపి, వైసిపిలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి, జయరామ్, జిల్లా, నగర నేతలు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, బోయి సత్యబాబు, బి.రమణారావు, పి.కష్ణ , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మచిలీపట్నంలో ధర్నా చేస్తున్న సిపిఎం, కాంగ్రెస్ నేతలు

బందరు బడ్జెట్ రూ.150 కోట్లు

పన్నులు, దుకాణాల అద్దెల ద్వారా ఆదాయం పెంపు **పన్నులు, అద్దెల భారాలు**



మాట్లాడుతున్న మేయర్ వెంకటేశ్వరమ్మ

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

మచిలీపట్నం నగరపాలక సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూ.150 కోట్లా 2 లక్షల 50 వేలతో ఆమోదం పొందింది. నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశ మందిరంలో బడ్జెట్ సమావేశంతోపాటు 18 అంశాలపై ప్రత్యేక సమావేశం సోమవారం నిర్వహించారు.

నగర పాలక సంస్థకు ఆస్తి, నీటి పన్నులు, ఇతర ఫీజులు, యూజర్ ఛార్జీల ద్వారా మొత్తం రూ.40 కోట్లా 56 లక్షల 50 వేలు, ప్రభుత్వ గ్రాంటుల ద్వారా మరో రూ.105 కోట్లా 5 లక్షలు ఆదాయం సమకూరుతుందని అంచనా వేశారు. అన్ని పద్దుల కింద రూ.145 కోట్ల 61 లక్షల 50 వేల ఆదాయం సమకూరనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సర ఆదాయంతో పోలిస్తే రూ.4 కోట్లా 41 లక్షలు వ్యయం ఎక్కువగా ఉంది. అయితే ప్రారంభ నిల్వ రూ.12 కోట్లా 2 లక్షలు 66 వేలుగా చూపారు. రాబోయే ఆర్థిక సంవత్సరం ముగింపు నిల్వ రూ.7 కోట్లా 61 లక్షల 66 వేలను ముగింపు నిల్వగా చూపారు. బడ్జెట్ అంశాలపై టిడిపి కార్పొరేటర్లు వ్యక్తం చేసిన సందేహాలకు అధికార పార్టీ కార్పొరేటర్ మేకల సుబ్బన్న, కమిషనర్ బాపిరాజు, సంబంధిత ఏఇలు వివరణ ఇచ్చారు.

ప్రోటోకాల్ అమలు చేయరా?

టిడిపి ఫ్లోర్‌లీడర్ మరకాని సమతాకీర్తి బడ్జెట్‌లోని గణాంకాలపై స్పష్టత కోరారు. ప్రధానంగా సచివాలయాల నిర్వహణకు నిధులు వ్యయంపై ప్రభుత్వ గ్రాంటుకంటే ఖర్చులు ఎక్కువ అవుతున్నాయన్న అంశాన్ని లేవనెత్తారు. సచివాలయాల నిర్వహణకు అత్యధికంగా ప్రభుత్వం గ్రాంటు ఇస్తుందని, కొంత మేర మాత్రమే కార్పొరేషన్ నుంచి వ్యయం చేస్తున్నట్లు కమిషనర్ బాపిరాజు తెలిపారు. ముడ నిధులతో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి 18 అంశాలపై నిర్వహించిన అత్యవసర సమావేశంలో టిడిపి కార్పొరేటర్లు పలు అంశాలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. సమతాకీర్తి మాట్లాడుతూ కార్పొరేషన్‌లో ఎక్కడా ప్రోటోకాల్ అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష సభ్యులున్న డివిజన్లలో స్థానిక కార్పొరేటర్‌లను రోడ్లు, డ్రెయిన్ల అభివృద్ధి కార్యక్రమాలకు పిలవడం లేదని వాపోయారు. డ్రైన్లు అస్తవ్యస్తంగా నిర్మిస్తున్నారని అన్నారు. నగరపాలక సంస్థలో ఎక్కడ పబ్లిక్ టాయిలెట్లు, లేవని, కోనేరు సమీపంలో పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ అంశాలపై టిడిపి కార్పొరేటర్లు సుధాకర్ తదితరులు మాట్లాడారు.

త్వరలో తాగునీటి సమస్యకు పరిష్కారం : మేయర్ వెంకటేశ్వరమ్మ

ప్రభుత్వం, మాజీ మంత్రి, ఎమ్మెల్యే పేర్ని సహకారంతో నగర పాలక సంస్థలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని మేయర్ వెంకటేశ్వరమ్మ తెలిపారు. పేర్ని నాని చొరవతో రూ.45 కోట్లతో నగరంలో తాగునీటి పథకాలు నిర్మాణాన్ని త్వరలో చేపట్టనున్నట్లు వివరించారు. కార్పొరేషన్‌లో ప్రస్తుతం 19 రిజర్వాయర్లు ఉన్నాయని, మరో 11 రిజర్వాయర్ల నిర్మాణాన్ని చేపట్టడంతోపాటు, పైప్‌లైన్‌లు విస్తరించనున్నట్లు చెప్పారు. మెడికల్ కాలేజీ నిర్మాణం, కొత్త కాలనీలు ఏర్పాటుకు అనుగుణంగా ఈ తాగునీటి పథకాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

పన్ను పోటు, దుకాణాలకు అద్దెల దరువు

ఇంటిపన్ను, ప్రకటనల పన్ను, ఖాళీ స్థలాల పన్నుల ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో రూ.14 కోట్ల 85 లక్షల ఆదాయం సమకూరగా, రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తం రూ.16 కోట్లా 56 లక్షలకు పెరుగుతుందని అంచనా వేశారు. మార్కెట్ పాటల ఆదాయం రూ.9 లక్షల నుంచి 10 లక్షలకు, మున్సిపల్ షాపు రూముల అద్దెలు ద్వారా రూ.2 కోట్లా 43 లక్షల నుంచి రూ. 2 కోట్ల 50 లక్షలకు, తాగునీటి సరఫరా ఛార్జీలు రూ.4 కోట్లా 30 లక్షల నుంచి రూ.5 కోట్లా 5 లక్షలకు పెంచుకోనున్నారు. ఈమేరకు ఆయా తరగతుల ప్రజలపై భారం పడనుంది.

కార్యాలయం, ఉద్యోగుల వేతనాల ఖర్చు రూ. 5 కోట్ల 17 లక్షలు

కార్పొరేషన్‌లో పనిచేసే ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు, విద్యుత్ బిల్లులు, వివిధ విభాగాల కార్యాలయాల నిర్వహణ, డ్రైన్లు, పారిశుధ్యం తదితర అంశాలకు సంబంధించి బడ్జెట్‌లో మొత్తం రూ.5 కోట్లా 17 లక్షల మేర ఖర్చులు చూపారు.

వైసిపి నేతల్లో గుబులు

తరచూ సమన్వయకర్తల మార్పు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గుండెల్లో గుబులు అలుముకుంది. అసెంబ్లీ నియోజక వర్గాల సమన్వయ కర్తలుగా నియమించిన వాళ్లనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మారుస్తుండటం ఆ పార్టీ అభ్యర్థుల్లో కలకలం రేపుతోంది. తమను కూడా మార్చుస్తారామోనని ఆందోళనలు మొదలయ్యాయి. ఇప్పటి వరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దాదాపు 9 జాబితాలను ప్రకటించారు. ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ పార్లమెంట్‌తో పాటు విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్, మైలవరం, తిరువూరు అసెంబ్లీ నియోజక వర్గాలకు సమన్వయ కర్తల పేరుతో అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపి కేశినేని నానిని, విజయవాడ పశ్చిమకు మైనారిటీ నేత షేక్ ఆసిఫ్, విజయవాడ సెంట్రల్‌కు విజయవాడ పశ్చిమ సిట్టింగ్ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్, మైలవరంనకు సర్నాల తిరుపతిరావు యాదవ్, తిరువూరుకు మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ పేర్లు ఖరారు చేశారు. అయితే ఇటీవల అవనిగడ్డ, తిరుపతి, మంగళగిరి అభ్యర్థులను రెండు మూడు సార్లు మార్పులు చేర్పులు చేశారు. ఇలా మార్పులు చేర్పులు జరుగుతుండటంతో ఇప్పటి వరకు పేర్లు ప్రకటించినా చివరి వరకు అవే పేర్లు ఉంటాయో లేదో అనే అనుమానాలు ఆ పార్టీ వర్గాల్లో వ్యక్తం అవుతున్నాయి. మరో వైపు ఇటీవల జరిగిన అభ్యర్థులు, కార్యకర్తల సమావేశంలో సిఎం జగన్ మాట్లాడుతూ ఇకపై అసెంబ్లీ, పార్లమెంట్ నియోజక వర్గాల సమన్వయ కర్తల ఖరారు విషయంలో మార్పులు ఉండవని, ఉన్న వారే దాదాపుగా సమన్వయ కార్యకర్తలుగా కొనసాగుతారని వెల్లడించారు. కానీ దానిని నిలుపుకోలేదు. ఆ తర్వాత కూడా సమన్వయ కర్తల జాబితాలను ప్రకటించారు. మంగళగిరి అభ్యర్థి మార్పు కూడ తర్వాతే జరిగింది. అవనిగడ్డ అసెంబ్లీ నియోజక వర్గంతో పాటు మచిలీపట్నం పార్లమెంట్ నియోజక వర్గం సమన్వయ కర్తల మార్పులు కూడా జరిగాయి. మచిలీపట్నం ఎంపి అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్, అవనిగడ్డ అసెంబ్లీ నియోజక వర్గం సమన్వయ కర్తగా సింహాద్రి రమేష్‌ను ప్రకటించారు. ఇదిలా ఉంటే విజయవాడ తూర్పు, జగ్గయ్యపేట, నందిగామ నియోజక వర్గాల సమన్వయ కర్తలను ప్రకటించలేదు. సిఎం చెప్పిన ప్రకారం విజయవాడ తూర్పుకు దేవినేని అవినాష్‌ను సమన్వయ కర్తగా గతంలో ప్రకటించారు. అలాగే జగ్గయ్యపేట, నందిగామ నియోజక వర్గాలకు సిట్టింగ్ ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు ఇన్‌చార్జీలుగా ఉన్నారు. అయితే వీరిని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. అయితే రాష్ట్రంలో తరచూ చేస్తున్న మార్పులతో అయోమయం నెలకొంది. తమ పేర్లు ఉంటాయో ఊడుతాయోనని ఆందోళన చెందుతున్నారు. మరో వైపు సామినేని ఉదయభానును విజయవాడ తూర్పుకు, దేవినేని అవినాష్‌ను జగ్గయ్యపేటకు మార్పు చేస్తారనే ప్రచారం కూడా సాగుతోంది. దీంతో వారు ప్రచారం చేసుకునేందుకు కూడా ఉత్సాహం చూపడం లేదని ఆ పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది.

నేడు నగరంలో సిఎం పర్యటన

రిటైనింగ్ వాల్, పార్క్‌కు ప్రారంభోత్సవం చేయనున్న జగన్

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి మంగళవారం విజయవాడ నగరంలో పర్యటిస్తారు. కనకదుర్గ వారధి వద్ద ఇరిగేషన్ రిటైనింగ్ వాల్, రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు ప్రారంభోత్సవం చేస్తారు. విజయవాడ కార్పొరేషన్ పరిధిలో పేదలకు ఇచ్చిన పట్టాలకు శాశ్వత హక్కులు కల్పించి లబ్ధిదారులకు అందజేస్తారు. ఉదయం 10 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి ముఖ్యమంత్రి బయలుదేరి కష్ణలంక కనకదుర్గ వారధి వద్దకు చేరుకుంటారు. ఈ కార్యక్రమాల అనంతరం తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు. పార్కు ప్రదేశాన్ని సోమవారం సిఎం కార్యక్రమాల సమన్వయకర్త, ఎంఎల్‌సి తలశిల రఘురామ్, సిపి కాంతిరాణా టాటా, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్ పరిశీలించారు. సిఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిపి తెలిపారు.



దుర్గమ్మను దర్శించుకున్నకేంద్ర మంత్రి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ కనక దుర్గమ్మను సోమవారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షకావత్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం కల్పించారు.



రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : మంగళవారం సాయంత్రం 6.31
సహర్ : బుధవారం ఉదయం 5.04

ఎస్‌బిఐల వద్ద సిపిఎం నిరసనలు

ప్రజాశక్తి-మైలవరం: సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం స్థానిక ఎస్‌బిఐ వద్ద నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రావూరి రమేష్‌బాబు మాట్లాడుతూ ఎన్నికల బాండ్లు రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు. తీసుకున్న లోను సామాన్యులు కట్టకపోతే వారిపై ప్రతాపం చూపించే అధికారులు లక్షలాది రూపాయలను ఎగ్గొట్టిన వారి నుండి ఎందుకు వసూలు చేయడంలేదని ప్రశ్నించారు. బిజెపి దేశ సంపదనంతా బడా కార్పొరేట్లకే దోచిపెడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సిహెచ్ సుధాకర్, వజ్రాల వెంకటరెడ్డి, సంధి పాము ఇస్సాక్, ముఠా వర్కర్స్ యూనియన్ సెక్రటరీ మారేశ్వరరావు, చెన్నారావు, వెంకటేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** ఎన్నికల బాండ్లు వివరాలు ప్రకటించాలని, ఎన్నికల బాండ్లు రాజ్యాంగానికి విరుద్ధమని, సుప్రీంకోర్టు ఇచ్చిన గత నాలుగేళ్లుగా అమ్మిన బాండ్లు వాటిని కొన్న వారి సమస్త సమాచారాన్ని ఎన్నికల కమిషనర్ కోరగా ఎస్‌బిఐ 116 రోజులు గడువు కావాలని కోరడం విడ్డూరమని సిపిఎం సీనియర్ నాయకులు కోట కృష్ణ అన్నారు. సోమవారం పట్టణంలోని కోదాడ రోడ్డులోని ఎస్‌బిఐ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, నాయకులు దంతాల నరేంద్ర, రావెళ్ల శేషు, షేక్ గౌస్‌మియా, వివి రాంప్రసాద్, ఎస్ రామనాథం, కోట రవికుమార్, బూసమ్మ, నాగరాణి తదితరులు పాల్గొన్నారు. **ఎ.కొండూరు:** కంభంపాడు ఎస్‌బిఐ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.రామకృష్ణారెడ్డి, పి.ఆనందరావు, ఆళ్ల అమ్మిరెడ్డి, రావుల రామకృష్ణ పాల్గొన్నారు. **విస్సన్నపేట:** ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటించాలని కోరుతూ విస్సన్నపేట ఎస్‌బిఐ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు, పులిబల్ల ఏడుకొండలు, కరెడ్ల ధనలక్ష్మి, వినుకొండ రంగారాని, ఆకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు:** ఎస్‌బిఐ తిరువూరు మెయిన్ బ్రాంచ్ ముందు సిపిఎం నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి, గుళ్లపల్లి వెంకటరత్నం, పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్, మండల కార్యదర్శి సాంబారు వెంకటే శ్వర్లు, నాయకులు ఎస్వీ.భద్రం, ఆకుల రవి, బి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ రూరల్ :** సుప్రీం కోర్టు ఆదేశాన్ని సైతం ధిక్కరించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాజమాన్యం తీరు అత్యంత గర్హనీయమని సీపీఎం మండల నాయకుడు జివి రంగారెడ్డి తీవ్రంగా నిరసించారు. సోమవారం మండలంలోని నున్న ఎస్‌బిఐ బ్రాంచ్ ముందు సీపీఎం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యాన ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.హరిబాబు, ఆంజనేయులు, జి.చినవెంకటరెడ్డి, పీవీఆర్, ప్రభాకరరెడ్డి, సత్యనారాయణరెడ్డి, రాంబాబు, లక్ష్మారెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.


ఎ.కొండూరులో...


మైలవరంలో...


జగ్గయ్యపేటలో...


నున్నలో...



విస్సన్నపేటలో...



తిరువూరులో...

ధూమపాన వ్యతిరేక దినోత్సవం



ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో ధూమపాన వ్యతిరేక దినోత్సవం కొండపల్లి బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంవి శేషగిరిరావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నో స్మోకింగ్ డే కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చింతాడ బ్రహ్మానందరావు, డాక్టర్ చింతాడ లలిత ప్రత్యూష, హైకోర్టు న్యాయవాది చింత నాగరాజు, కొండపల్లి మాజీ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వరరావు, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పట్ల కామేశ్వరరావు, ఎస్.నాగరాజు, సర్దార్ సాహెబ్ పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభం



ప్రజాశక్తి-మైలవరం: మండలంలోని చిలుకూరువారిగూడెం గ్రామంలో సచివాలయం, వెల్నెస్ సెంటర్‌ను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని నాని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మైలవరం ఇన్చార్జి స్వర్ణాల తిరుపతిరావు, నియోజకవర్గ పరిశీలకులు అప్పిడి కిరణ్ కుమార్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, పుల్లూరు పిఎసిఎస్ అధ్యక్షులు చిలుకూరు రామిరెడ్డి పాల్గొన్నారు.

గయాసుద్దీన్‌కు సీటివ్వాలని ర్యాలీ



ప్రజాశక్తి-భవానీపురం : రానున్న ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ జనసేన టికెట్‌ను జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజ గ్రూప్ చైర్మన్ అయిన షేక్ గయాసుద్దీన్ (ఐ జా)కు కేటాయించాలని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను కోరుతూ పలువురు మహిళలు సోమవారం సాయంత్రం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. భవానిపురంలోని దుర్గమ్మ ఫ్లైఓవర్ వద్ద నుంచి స్వాతి సెంటర్ వరకు ఈ జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా పెండ్యాల నాగమణి , సిద్ధంశెట్టి జయ, గుండు దేవి, రాధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రక్ డ్రైవర్లకు శిక్షణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రముఖ లూబ్రికెంట్ సంస్థ క్యాస్ట్రోల్ ఆధ్వర్యంలో ట్రక్ డ్రైవర్లకు ప్రత్యేకంగా డ్రైవింగ్‌లో శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ సాంగా తెలిపారు. నగరంలోని క్యాస్ట్రోల్ సంస్థ కార్యాలయంలో డ్రైవర్లకు శిక్షణ తరగతులను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ట్రక్ డ్రైవర్ల వృత్తి పరమైన సామర్థ్యాలను పెంపొందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. క్యాస్ట్రోల్ సిఆర్బీ టర్బోమ్యాక్స్ పేరుతో ఇంటరాక్టివ్ నాలెడ్జి షెషన్లు కూడా నిర్వహిస్తున్నామని సుమారు 500 మందికిపైగా డ్రైవర్లకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. డ్రైవింగ్ భద్రత, ట్రక్ యాజమాన్యం, కొత్త సాంకేతికత, వ్యాపార లాభదాయకత అనే నాలుగు అంశాలలో ట్రక్కర్లకు నైపుణ్యతను పెంపొందించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు.

లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించాలని ధర్నా

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మున్సిపల్ పరిధిలో జి ప్లస్ త్రీ ఇల్లు నిర్మాణం పేరుతో నందిగామ పట్టణ ప్రజల దగ్గర మున్సిపల్ అధికారులు డీడీలు రూపంలో మూడు విభాగాలుగా 500 నుండి రూ.50 వేల వరకు డబ్బులు వసూలు చేశారు. ఆరు సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు లబ్ధిదారులకు ఇళ్లు ఇవ్వలేదు. దీనికి తోడు జి ప్లస్ త్రీ ఇల్లు నిర్మాణం పేరుతో రూ.3.70 లక్షలు లోన్ తీసుకున్నారని, తిరిగి డబ్బులు చెల్లించాలని ఎస్‌బిఐ సిబ్బంది లబ్ధిదారులకు ఫోనులు చేసి బెదిరిస్తున్నారు. కొంతమంది లబ్ధిదారుల అకౌంట్లలో అమ్మఒడి, రైతు భరోసా లాంటి పథకాల డబ్బు ఉంటే ఇఎంఐ కింద జమ చేసుకుంటున్నారు. దీంతో సోమవారం నందిగామ పట్టణంలోని ఎస్‌బిఐ బ్యాంకు వద్ద సిపిఎం నాయకులు లబ్ధిదారులతో ధర్నా నిర్వహించారు. తక్షణమే జి ప్లస్ త్రీ ఇళ్లు అప్పజెప్పాలని, కట్టినటువంటి డబ్బు తిరిగి వాళ్లకి వడ్డీతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ హేమమాలినికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ కార్యదర్శి కె.గోపాల్, పట్టణ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, దామోదర్, కర్రీ వెంకటేశ్వరరావు శ్రీనివాసరావు, రవిశేఖర్, కాశీం, శ్రీను, మునీర్ తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని ధర్మవరప్పాడు తండాకి చెందిన 40 కుటుంబాలకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు సోమవారం శ్రీరాం తాతయ్య సమక్షంలో టిడిపిలో చేరారు. వీరికి తాతయ్య, నూకల కుమార్ రాజా, చిన్నబాబు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగులోతు మణి హుస్సేన్, టిడిపి అధ్యక్షులు నూనావత్ నారాయణ, ఇస్లావత్ జ్వాలా, బాణావతు చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ చేయూత పంపిణీ

ప్రజాశక్తి-విస్సన్నపేట

15 సచివాలయాల పరిధిలో వైఎస్ఆర్ చేయూత నాలుగో విడత చెక్కును తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ చేతుల మీదగా లబ్దిదారులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏం వనజాక్షి రాజేష్, వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు, గాజుల శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి, కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణరెడ్డి, నక్కలపు కుటుంబరావు, కెడిసిసి డైరెక్టర్ భూక్య రాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
మంగళవారం 12 మార్చి 2024

కాంట్రాక్ట్ సిబ్బందికి రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు అందజేత

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు కష్ణా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో వివిధ కేటగిరిలలో కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న 160 మంది ఉద్యోగులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతా బాయి సోమవారం రెగ్యులర్ ఉత్తర్వులను అందజేశారు.వీరిలో మల్టీపర్పస్ అసిస్టెంట్(మహిళ) 29 మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్(పురుష) 126 మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ ఐదుగురు ఉన్నారు.



నూతన కార్యవర్గం

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కవుతరం గ్రామంలోని గల శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నూతన కార్యవర్గ ఎన్నిక సోమవారం నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ గా ఆరేపల్లి శ్రీనివాసరావుని ఎన్నుకున్నారు. సభ్యులుగా కోనా సత్యనారాయణ, వట్టిప్రోలు కమల కుమారి, అడుసుమిల్లి పద్మావతి, కొమరగిరి కొండలమ్మ, తిమ్మనపూడి నాగరాజు, పెయ్యల శ్రీనివాసరావు, ఎక్స్ అఫీషియల్ నెంబర్ రొంపిచర్ల రవితేజ నియమితులైనట్లు తెలిపారు. కృష్ణాజిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పడమట సుజాత, పిఎసిఎస్ అధ్యక్షులు వడ్లమూడి నాగమోహన్ (చిన్ని)కొండాలమ్మ దేవస్థానం అభివద్ధి కమిటీ మాజీ ఛైర్మన్ బాడిగ భాస్కరరావు (నాని), పడమట నాంచారయ్య, సలాం తదితరులు పాల్గొన్నారు.

నోడల్ అధికారి నియామకం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : దివ్యాంగులు, వయోవృద్ధులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాల వద్ద వారికి అవసరమైన సౌకర్యాల కల్పనకు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు నోడల్ అధికారిని నియమించారు. సాధారణ ఎన్నికలు- 2024 సందర్భంగా కృష్ణాజిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులు, వయోవృద్ధులు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వారికి అవసరమైన వీల్ చైర్స్ వంటి సౌకర్యాలు కల్పనకు జిల్లా దివ్యాంగుల, వయోవద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి. కామరాజును నోడల్ అధికారిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : డిఇఒ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈ నెల 18 వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి తాహెర సుల్తానా తెలిపారు. సోమవారం జిల్లా విద్య శాఖాధికారి వారి ఛాంబర్ లో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో డి ఇ ఓ మాట్లాడుతూ మార్చి 18వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఉదయం 9:30 నుండి 12: 45 జరిగే పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.జిల్లాలో ఈసారి మొత్తం 26,507 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారన్నారు. అందులో 14,455 మంది బాలురు కాగా 12,052 మంది బాలికలు ఉన్నారన్నారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థిని విద్యార్థులు 21,458 కాగా,ప్రైవేట్ విద్యార్థిని విద్యార్థులు 5049 ఉన్నారన్నారు. ఈ పరీక్ష కేంద్రాలను ఎబి సి,అను మూడు కేటగిరీలుగా విన‌జించడం జరిగిందన్నారు. అలాగే 151 చీఫ్ సూపరింటెండెంట్ లను, డిపార్ట్మెంట్ అధికారులను నియ మించామన్నారు. జిల్లా మొత్తం 10 రూట్లుగా విభజించి 10 మంది రూట్ అధికారులను, పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసేందుకు 19 సిట్టింగ్ స్క్వాడ్లను, 5 ఫ్లైయింగ్ స్క్వాడ్ లను నియమించామన్నారు. అలాగే ఈ సారి ప్రశ్నాపత్రాల్లో ప్రతి పేజీలోనూ ప్రత్యేకంగా తొలిసారిగా యూనిక్ క్యూఆర్ కోడ్ నిక్షిప్తమై ఉందని ఎవరైనా ప్రశ్నాపత్రాన్ని లీక్ చేస్తే వెంటనే అది ఏ అభ్యర్థి ఏ పరీక్షా కేంద్రం నుండి బయటపడిందో వెంటనే తెలుస్తుందన్నారు.



మాట్లాడుతున్న డిఇఒ తహెరా సుల్తానా

స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత : ఎస్పి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల సమస్య ఏదైనా చట్ట పరిధిలో విచారణ చేసి పూర్తి పరిష్కారం అందిస్తామని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించి న్యాయం అందించడానికి కష్ణా జిల్లా పోలీస్ శాఖ ఏళ్ల వేళల సిద్ధంగా ఉంటుందన్నారు. కాబట్టి ప్రజలు ధైర్యంగా వారి సమస్యలను ధైర్యం గా పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావచ్చని బరోసా ఇచ్చారు.మొత్తం 25 ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ కార్యాలయ అధికారులు తెలిపారు.



సమస్యలు వింటున్న ఎస్పి అద్నాన్ నయీమ్

రాడార్ల వినియోగంపై విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక ఎస్ఆర్జిఇసి కళాశాల లో స్టూడెంట్ డెవలప్మెంట్ ప్రోగ్రాం లో భాగంగా రాడార్, సెన్సార్లను ఐఓటి అప్లికేషన్లు ఏ విధంగా ఉపయోగించాలో అనే అంశంపై విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి కోదండ రామారావు మాట్లాడుతూ విద్యార్థులు అడ్వాన్స్ టెక్నాలజీలో భాగంగా ఐఓటి అప్లికేషన్స్ పై దష్టి పెట్టాలని అన్నారు. ఇందులో భాగంగా ఈ టెక్నాలజీలో నిష్ణాత్తులైన డైరెక్టర్, శష ప్రయాతి టెక్నాలజీస్, బెంగళూరు మరియు ఎన్ఐటి సూరత్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి శ్రీహరి విద్యార్థులకు ఉపయోగకరమైన థియరి, ప్రాక్టికల్స్ విధానంలో శిక్షణ అందించారు. ఈ శిక్షణ తరగతులు ఈనెల 16 తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఇసీఇ విభాగాధిపతి డాక్టర్ బి రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్వైజర్ డాక్టర్ పి రవీంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ అకాడమిక్స్ డాక్టర్ ఎం ఆర్ సి హెచ్ శాస్త్రి, డైరెక్టర్స్ డాక్టర్ ప్రసాద్, డాక్టర్ ఎం కామరాజు, కోఆర్డినేటర్ బి వంశీకష్ణ,ఇసీఇ విభాగ బోధన సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశకి- కలక్టరేట్ (కృష్ణా) : వచ్చే మూడు రోజుల్లో ఎన్నికల షెడ్యూలు ప్రకటించే అవకాశం ఉన్నందున వివిధ పథకాల కింద చేపట్టిన పనులను వచ్చే రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, ఆర్డీవో ఎం.వాణి, జెడ్పి సిఇఓ జ్యోతి బసులతో కలసి స్పందన కార్యక్రమం నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రాబోతోందన్నారు.ఆలోగా ఇప్పటికే మొదలుపెట్టిన పేదలకు ఇంటి పట్టాల పంపిణీ, డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్, భూ హక్కు పత్రాలు, ఆరోగ్యశ్రీ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రెండు రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. అలాగే గ్రామ వార్డు సచివాలయాల భవనాలు, ఆరోగ్య కేంద్రాల భవనాలు, రైతు భరోసా కేంద్రాల భవనాల నిర్మాణ పనులు విద్యుత్ పనులు రెండు రోజుల్లో పూర్తిచేసి సంబంధిత అధికారులకు అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, డిపిఓ నాగేశ్వర్ నాయక్, డిఎస్ఓ పి పార్వతి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, పౌరసరఫరాల సంస్థ డిఎం సతీష్, ఐసిడిఎస్ పిడి సువర్ణ, జిల్లా ఉద్యాన అధికారి జే జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : రాష్ట్రాభివద్ధి, యువత భవిష్యత్తు కోసమే టీడీపీ-జనసేన కలిసి పనిచేయాలని ఇరుపార్టీల అధినేతల నిర్ణయం తీసుకున్నారని టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బేతా శేషుకుమార్, జనసేన మండల కార్యదర్శి వీరం వినయ్కుమార్ తెలిపారు. బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలో టీడీపీ-జనసేన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు తుమ్మల బ్రహ్మాజీ, మూల్పూరి పూర్ణచంద్రరావు, రావులపల్లి ఆంజనేయులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి అనుమతివ్వాలని వినతి

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లోని పోలీసు అవుట్ పోస్టు పైభాగంలో బాబా సాహెచ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి దారం కరుణాకర్ కోరారు. సోమవారం స్థానిక ఆర్‌డివో కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో ఆర్‌డివో పి.పద్మవతికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దారం కరుణాకర్ మాట్లాడుతూ కోతిబొమ్మ సెంటర్‌లో ఉన్న ప్రపంచ మేధావి నవభారత రాజ్యాంగ నిర్మాత డా॥బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని రైల్వే బ్రిడ్జి నిర్మాణం వల్ల తొలగిస్తామని అధికారులు తెలపుతున్నారన్నారు. ఆ విగ్రహాన్ని నెహ్రూచౌక్ సెంటర్‌లోని పోలీసు అవుట్ పోస్టు పైభాగంలో నిర్మించేందుకు అనుమతులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా నాయకులు గోపి నాయక్, బొడ్డు జయరాజు, దారం బాబీ, మురళీకృష్ణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ప్రమాణం స్వీకారం

ప్రజాశక్తి-గన్నవరం : వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ మేలు జరిగిందని భావిస్తేనే తనకు ఓటు వేయండని అడిడే నాయకుడు సీఎం జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ఎంపీపీ అనగాని రవి అన్నారు. మండల పరిధిలోని గొల్లనపల్లిలో ఇటీవల ఎన్నుకున్న వైఎస్సార్ సీపీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం, యూత్ ఆత్మీయ సమావేశం సోమవారం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ రవి మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి సంక్షేమ పథకాన్ని లబ్ధిదారుల ముంగిటకే చేర్చిన ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, పడమట సురేష్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి పోలిమెట్ల జయరాజు, వైఎస్సార్ సీపీ గ్రామ సీనియర్ నాయకుడు కోటగిరి ప్రసాదరావు (ప్రసాదం) పాల్గొన్నారు.



పోగొట్టుకున్న పర్సు అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి విలేఖరులు నిజాయితీ చాటుకున్నారు. సోమవారం చల్లపల్లి విలేఖరులు షేక్ ఎజాజ్ అహమద్, పెనుమూడి శ్రీనివాసరావులకు చల్లపల్లి మండలం లక్ష్మీపురం వద్ద జాతీయ రహదారిపై పర్సు దొరికింది. అందులో ఫోన్, రూ.50వేలు విలువైన బంగారం, రూ.2వేలు నగదు ఉన్నాయి. వెంటనే చల్లపల్లి ఎస్ఐ సీహెచ్ చిన్నబాబుకు సమాచారం అందించారు. పర్సులో ఉన్న ఫోన్ ద్వారా పసుపు పోగొట్టుకున్న వారిని ఆరా తీసి బంటుమిల్లికి చెందిన మాగంటి సత్యనారాయణ- శివపార్వతిలదిగా గుర్తించారు. సత్య నారాయణ దంపతులు ఘంటసాల మండలం చిలకలపూడి వెళుతూ పర్సు పోగొట్టుకున్నట్లు తెలిపారు. దొరికిన పర్సును నిజాయితీగా చల్లపల్లి పోలీస్ స్టేషనులో ఎస్ఐ చిన్నబాబు ద్వారా సత్యనారాయణ దంపతులకు అప్పగించారు. నిజాయితీ చూపిన విలేఖరులు షేక్ ఎజాజ్ అహమద్, పెనుమూడి శ్రీనివాస రావులను ఎస్ఐ చిన్నబాబు అభినందించారు.

విద్యుత్ శాఖ దాడులు

- **రూ. 4.92 లక్షల అపరాధ రుసుం వసూలు**

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండలంలోని పలు ప్రాంతాలలో విద్యుత్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మీటర్లను తనిఖీ చేశారు. సోమవారం జిల్లా విద్యుత్ విజిలెన్స్ అధికారి కే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఐదు బందాలు గా విడిపోయి తనిఖీలు నిర్వహించారు. ఇందులో 2199 గహాల మీటర్లు 58 వాణిజ్య సర్వీసులను తనిఖీ చేయగా ఇందులో 198 సర్వీసులకు చెందినవారు అక్రమంగా విద్యుత్తు వాడుకోవడాన్ని గుర్తించి వారి వద్ద నుండి రూ 4 లక్షల 92,000 అపరాధ రుసుముగా వసూలు చేసినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. ఎవరైనా విద్యుత్ శౌర్యానికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యుత్ చౌ ర్యాలకు పాల్పడినట్లు తెలిస్తే 9493174384, 9493 174285, 8331014951 నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏఎన్ సుబ్రహ్మణ్యేశ్వరరావ్ ఏఈ వెంకటేశ్వరరావుతో పాటు పలువురు ఏడిఏలు, ఏఈలు జేఈలు సిబ్బంది పాల్గొన్నారు

కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి కోడూరు : మహిళల అభ్యున్నతి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లక్ష్యమని, స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 35 మంది మహిళలకు మంజూరైన కుట్టుమిషన్లను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. గ్రామీణ ఆర్థిక అభివద్ధి సంస్థ ద్వారా నెల రోజులు పాటు ఉచితంగా శిక్షణ అందించి కుట్టుమిషన్లను అందజేశారు. దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ వెన్న షైనీ, మండల కన్వీనర్ పరిశె మాధవరావు, జిల్లా రైతు నాయకులు కొండవీటి వీర వెంకట నారాయణరావు, ఎంపీడీవో ఆర్ శ్రీనివాసరావు, కష్ణారావు, ఈవో పి ఆర్ డి రాజనాల నాగ రేవతి పాల్గొన్నారు.

దాడికి ఖండన

ప్రజాశక్తి-కోడూరు : జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఉమ్మడి కష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత అన్నారు. సోమవారం స్థానిక పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో అసలు మహిళలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. తక్షణమే పోలీసులు రాయపాటి అరుణపై దాడి చేసిన వారిని శిక్షించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

టోకుగా విఎంసి ఉద్యోగాల అమ్మకాలు

- అర్హులతో భర్తీ చేయకుంటే ఆందోళన
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్



సమావేశంలో మాట్లాడుతున్న కాశీనాథ్

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థలో ఆప్కాస్ ఉద్యోగాల అమ్మకాల్లో చేతులు మారిన రూ.4 కోట్ల కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ డిమాండ్ చేశారు. గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్‌లో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టి.ప్రవీణ్‌తో కలిసి సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పశ్చిమ నియోజకవర్గంనకు చెందిన అధికార వైసిపి నేతలు, విఎంసిలోని ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు కుమ్మక్కై 159 ఆప్కాస్ ఉద్యోగాలను సుమారు రూ.4 కోట్ల మేర సొమ్ము చేసుకున్నట్లు బాధితుల నుంచి అందిన సమాచారం మేరకు తమ పరిశీలనలో అనేక అంశాలు వెలుగు చూశాయని పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలో వివిధ విభాగాల్లోని ఖాళీ ఉద్యోగాల భర్తీ చేసేందుకు నగరపాలక సంస్థ అధికారులు అనుసరించిన ప్రక్రియ విధానంలోనే అనేక అనుమానాలు, సందేహాలు, అవినీతి అక్రమాలకు తావిచ్చే విధంగా ఉందని పేర్కొన్నారు. విఎంసి నిబంధనలకనుగుణంగా పారదర్శకంగా ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులయిన నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి చూపించాల్సిన అధికార వైసిపి, విఎంసి అధికారులు నిబంధనలకు పాతరేసి ఒక్కో పోస్టును రూ.2 నుంచి 5 లక్షల వరకు బేరంపెట్టి టోకుగా అమ్ముకొని భారీ మొత్తంలో సొమ్ము చేసుకున్నారని ప్రచారం జరుగుతుందని పేర్కొన్నారు. కార్పొరేషన్‌లోని వివిధ విభాగాల్లో ఉన్న 159 ఖాళీ పోస్టులను భర్తీ చేయడానికి గత డిసెంబర్ 19న నోటిఫికేషన్ విడుదల చేయగా ఎక్కడా నిబంధనలు పాటించలేదన్నారు. ఈ నెల 8, 9, 10 తేదీలు వరుసగా మూడు రోజులు సెలవులు రాగా వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఆహ్వానిస్తూ ఈ నెల 10వ తేదీన విఎంసి కమిషనర్ పేరు మీద ప్రకటన విడుదల చేశారని తెలిపారు. కాల్ లెటర్స్ సచివాలయాల వద్ద ఇచ్చి ఈ నెల 11న నగరంలోని ఐదు కేంద్రాల్లో ఇంటర్వ్యూలు జరపాలని సంబంధిత అధికారులను నగర కమిషనర్ ఆదేశించడం పలు విమర్శలకు తావిస్తుందన్నారు. ఇప్పటికైనా ఉద్యోగాల కల్పనలో జరిగిన కుంభకోణంపై విచారణ జరిపించి, దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరితో పోస్టులను భర్తీ చేయాలని, లేకపోతే ఆందోళన చేయాల్సి వస్తోందని కాశీనాథ్ హెచ్చరించారు.

మంచినీటి పైప్‌లైన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్ : 50వ డివిజన్ మహంతిపురం దాసాంజనేయ వీధి తదితర ప్రాంతాల్లో మంచినీటి కొరత నివారించేందుకు చేపల



మార్కెట్ రిజర్వాయర్ నుండి సప్లై ద్వారా ఇంటర్ కనక్షన్ లైన్ కలిపేందుకు సోమవారం పనులను కార్పొరేటర్ బోయి సత్యబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి ముందే మంచినీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు మంచినీటి సరఫరా మెరుగుపరిచేందుకు మున్సిపల్ కమిషనర్‌కు సమస్యను వివరించినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో కొత్త వాటర్ పైప్‌లైన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పాడైపోయిన బోరింగ్‌లు రిపేర్లు చేయించడం జరుగుతుందని తెలిపారు.

కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-భవానీపురం : 44వ డివిజన్ నాగేంద్రస్వామి కొండపైన రూ.33 లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్‌కు



సోమవారం అభివద్ధి, వైసిపి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త షేక్ ఆసిఫ్, 44 డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ సీఎం జగనన్న పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను పెద్ద మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైలవరపు దుర్గారావు, వీరంకి సత్యనారాయణ, కుంభ జోజి, దుర్గారెడ్డి, పైలా అప్పారావు పాల్గొన్నారు.

విలేకరి ప్రకాష్‌రావు మృతికి నివాళి

ప్రజాశక్తి-వీరులపాడు: వీరులపాడు విశాలాంధ్ర పత్రిక విలేకరిగా పని చేస్తున్న ప్రకాష్‌రావు సోమవారం జగ్గయ్యపేట మండలం



కొనకంచి గ్రామంలో మృతిచెందారు. వీరులపాడులో జన్మించిన ప్రకాష్‌రావు గ్రామీణ వైద్యులుగా ప్రజలకు ఉచితంగా వైద్య సేవలందించారు. పేదల సమస్యల కోసం నిత్యం పని చేశారు. నందిగామ ఏరియా కమ్యూనిస్టు నాయకులుగా, రాష్ట్ర సమితి సభ్యులుగా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులుగా పని చేశారు. జమ్మవరం భూ పోరాటంలో ప్రకాష్ రావు కీలకపాత్ర పోషించారు. ప్రకాశరావు మృతి పట్ల రైతు నాయకులు మట్టికొండ చంద్రమోహన్, వాసిరెడ్డి రమేష్, స్టాలిన్ సిపిఐ నాయకులు గులుల్ అహ్మద్, సిపిఎం మండల కార్యదర్శి ప్రకాశరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్, మండల నాయకులు చాట్ల రవి, వైసిపి నాయకులు ముత్తరెడ్డి ఆవుల రమేష్, టిడిపి నాయకులు గురజాల అజయ్‌కుమార్, పాత్రికేయులు నివాళులర్పించారు. ప్రకాష్‌రావు అంతక్రియలు కొనకంచి గ్రామంలో మంగళవారం ఉదయం జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

రజకవృత్తిదారుల సంక్షేమంపై నిర్లక్ష్యం : భాస్కరయ్య

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్: రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కారం కోసం కషి చేసే అభ్యర్థులకు ఏపీ రజక వత్తిదారుల సంఘం మద్దతు తెలుపుతుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య చెప్పారు. సోమవారం సెంట్రల్ నియోజకవర్గం



మాట్లాడుతున్న భాస్కరయ్య

సుందరయ్య నగర్‌లోని రజక కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి లింగాల నిర్మలమ్మ అధ్యక్షత వహించగా భాస్కరయ్య మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగున్నర సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వం రజక వృత్తిదారుల అభివద్ధి, సంక్షేమం పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభించిందన్నారు. రజక అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్‌కు విధివిధానాలు రూపొందించకుండా నిధులను పక్కదారి పట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బొజ్జ సుబ్బారావు, కె.శ్రీనివాసరావు పాగోలు శ్రీనివాస్, జగన్, దుర్గాభవానీ తదితరులు పాల్గొన్నారు.



జిజిహెచ్‌కు అత్యాధునిక అంబులెన్సులు

ప్రజాశక్తి-హెల్త్ యూనవర్సిటీ: జిజిహెచ్‌కు రెండు అత్యాధునిక లైఫ్ సపోర్ట్ అంబులెన్సులు అందుబాటులోకి రావడంతో రోగుల వైద్య సేవలను సకాలంలో అందించేందుకు వీలవుతుందని విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ అన్నారు. సోమవారం విజయవాడలోని న్యూ జిజిహెచ్‌లో రూ.55 లక్షల ఎంపి ల్యాడ్స్ నిధులతో సమకూర్చిన రెండు అత్యాధునిక అంబులెన్సులను సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్ తదితరులతో కలిసి ఎంపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ జీజీహెచ్‌కు ఉన్న అంబులెన్సుల అవసరాన్ని జిల్లా కలెక్టర్ గారు తన దష్టికి తీసుకొచ్చిన వెంటనే రూ.70 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. జీజీహెచ్ నుంచి అత్యంత నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రణాళికాయుతంగా చర్యలు చేపట్టడం జరిగిందని.. అత్యవసర వైద్య సేవల వ్యవస్థను కూడా బలోపేతం చేసినట్లు వివరించారు. అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ అంబులెన్సులో అత్యాధునిక పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందని.. వెంటిలేటర్, డీఫిబ్రిలేటర్, సక్షన్ యూనిట్, ఆక్సిజన్ సప్లై యూనిట్ తదితరాలు ఉంటాయన్నారు. అత్యాధునిక అంబులెన్సుల వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని లైఫ్ సపోర్ట్‌తో ఆసుపత్రికి సత్వరం తరలించేందుకు వీలవుతుందని.. విలువైన ప్రాణాలను కాపాడేందుకు అవకాశముంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బి.ప్రవల్లిక, సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. కె.సుధాకర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. డి.వెంకటేష్, అడిషనల్ డీఎంఈ డా.సూర్యశ్రీ, సీఎస్ఆర్ఎంవో డా. పి.పద్మావతి, డిప్యూటీ సీఎస్ఆర్ఎంవోలు డా. యు.శోభ, సూర్యమంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

కెజిబివిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం

మండలంలోని రంగాపురం కస్తూరిబాగాంధీ విద్యాలయంలో ఆరో తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం, 7, 8, 9 తరగతులలో ఖాళీలకు ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఎస్ఒ ఎం.శ్యామల తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు https://apkgbv.apcfss.in వెబ్‌సైట్‌లో ఆన్లైన్ ద్వారా ఈ నెల 13 నుంచి వచ్చే నెల 11వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం రంగాపురంలోని కెజిబివి విద్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు. **గంపలగూడెం:** స్థానిక కేజీబీవీ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలు కోరుతున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ మోక్షగుండం వెంకటలక్ష్మి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు దారిద్రరేఖకు దిగువున్న (బిపిఎల్) జీవిస్తున్న బాల బాలికలు మాత్రమే అర్హులుగా చెప్పారు.

ఆకట్టుకున్న ఆర్ట్, క్రాఫ్ట్ కళాకృతులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ ఉమెన్స్ వింగ్, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం మహిళా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని బాలోత్సవ్ భవన్‌లో 40 మంది మహిళా కళాకారులతో 250 కి పైగా ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కళాకతులతో ప్రదర్శన నిర్వహించారు. ఈప్రదర్శనను జన శిక్షణ సంస్థాన్ చైర్మన్ ఎన్.విద్యా కన్నా లాంచనంగా ప్రారంభించారు. ప్రత్యేక అతిథిగా సేఫ్ సంస్థ అధ్యక్షురాలు జి.జ్యోత్స్న హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం మహిళా విభాగం బాధ్యులు కె.స్వరూపారాణి, పి.విజయ, స్ఫూహార్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ వి.భారతీదేవీ, చంద్రిక పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ మహిళా విభాగం ఇన్చార్జి అరసవల్లి సంధ్యారాణిని, కోఆర్డినేటర్లు స్వాతి పూర్ణిమ, మేడా రజని, లక్ష్మీ సుధారాణి, లలితా సౌజన్యలను ఘనంగా సత్కరించారు.



అతిథుల చేతుల మీదుగా ప్రదర్శనలో పాల్గొన్న మహిళలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ అధ్యక్షుడు అనుమకొండ సునీల్ కుమార్, ఉపాధ్యక్షుడు గిరిధర్ అరసవల్లి, ప్రధాన కార్యదర్శి స్ఫూర్తి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మల్లిక్, వర్కింగ్ కమిటీ మెంబర్లు చిత్రం సుధీర్, శ్రావణ్ కుమార్, కూనపురెడ్డి నారాయణరావు, జాషువా సాంస్కతిక వేదిక ప్రధాన కార్యదర్శి గుండు నారాయణరావు పాల్గొన్నారు.

ఇళ్లస్థలాలపై వినతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని కోరుతూ ఇబ్రహీంపట్నం తహసీల్దార్ రాజుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రభుత్వ జిఓ ప్రకారం అర్హత ఉన్న జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని, ప్రభుత్వ అధికారులు కూడా వివిధ ప్రక్రియలు పూర్తి చేసి అర్హుల జాబితాను తయారు చేశారని పేర్కొన్నారు. మరికొద్ది రోజుల్లో ఎన్నికల ప్రకటన వచ్చే అవకాశం ఉందని, వెంటనే నిధులు విడుదల చేసి స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మన్నే నాగేశ్వరావు, సత్య, నాగరాజు, నరేష్, రాఘవులు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

పేటలో హైవే బస్టాండ్ ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ఆటోనగర్ సమీపంలో కోటి రూపాయలతో నిర్మించిన హైవే బస్టాండ్‌ను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఆరు మాసాలలో హైవే బస్టాండ్‌ను పూర్తి చేశామన్నారు. ఈ బస్టాండ్ పక్కనే ఎలక్ట్రికల్ ఛార్జింగ్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మరికొద్ది రోజుల్లో ఆ పనులు కూడా పూర్తవుతాయన్నారు. పారిశ్రామికంగా రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న జగ్గయ్యపేట పట్టణంలో ఇలాంటి అభివద్ధి కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. జగ్గయ్యపేట పట్టణం జాతీయ రహదారికి రెండు కిలోమీటర్ల లోపలికి ఉండటంతో హైదరాబాదు, తిరుపతి, విశాఖపట్నం తదితర బస్సులు పట్టణంలోని బస్టాండ్‌కు రావడం లేదన్నారు. హైదరాబాద్ వెళ్లాలంటే ఇక్కడి ప్రజలు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న తెలంగాణలోని కోదాడ వెళ్లాల్సి వస్తుందన్నారు. దీన్ని దృష్టిలో



పెట్టుకొని హైవే బస్టాండ్ నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఈడి గోపీనాథ్ రెడ్డి, ఆర్ఎం దానం, ఆర్టిసి జోనల్ చైర్మన్ పిన్నెల్లి మహేష్, నెడ్ కాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హాఫీజున్నిసా ఫిరోజ్‌ఖాన్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్, బాజీ పాల్గొన్నారు.

ఆసిఫ్ పర్యటన

ప్రజాశక్తి-వన్‌టౌన్

వైసిపి ప్రభుత్వం చేతల ప్రభుత్వమని ఆ పార్టీ పశ్చిమ ఇన్‌ఛార్జి షేక్ అసిఫ్ అన్నారు. సోమవారం పశ్చిమ నియోజకవర్గం 46వ డివిజన్‌లో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నరేంద్ర అధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆసిఫ్ పాల్గొన్నారు. ప్రతీ గడపకు వెళ్లి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ బండి పుణ్యశీల, మాజీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, కార్పొరేటర్లు యలకల చలపతిరావు, మరుపిల్ల రాజేష్, బాపతి కోటిరెడ్డి, పడిగపాటి చైతన్యరెడ్డి పాల్గొన్నారు.

ఎలక్టోరల్ బాండ్ల వివరాలు వెల్లడించాలి

- ఎస్‌బిఐ వద్ద ధర్నాల్లో నేతలు



హనుమాన్‌జంక్షన్‌లో ధర్నాలో పాల్గొన్న వై.నరసింహారావు

సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికల బాండ్ల సమాచారం అందజేయాలని కోరుతూ కృష్ణాజిల్లాలో పలుచోట్ల ఎస్‌బిఐ బ్యాంకుల ముందు సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాయకులు ధర్నాలు నిర్వహించారు. హనుమాన్‌జంక్షన్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, గన్నవరంలో జరిగిన నిరసనలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ రఘు పాల్గొని మాట్లాడారు.

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : తక్షణమే సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన బాపులపాడులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట ఎన్నికల బాండ్ల వివరాలు అందజేయాలని సిపిఎం, సిపిఐ మండలకమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అత్యున్నతమైన, అతి పెద్ద డిజిటలైజేషన్ కలిగి, దాదాపు 48 కోట్ల ఖాతాలు కలిగిన ప్రభుత్వ రంగ సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తమకు జూన్ 30 వరకు సమయం కావాలని దరఖాస్తు చేయటం ఎంత మాత్రం సమంజసం కాదని, కోర్టు తీర్పునకు విరుద్ధమని పేర్కొన్నారు. తక్షణమే ఎన్నికల బాండ్ల వివరాలు ఎలక్షన్ కమిషన్కు అందజేయాలని అన్నారు. బాండ్లు ఇచ్చిన వారికి పుచ్చుకున్న వారికి మధ్య క్విడ్ ప్రోకో(నీకిది -నాకది) అనే బాగోతం నడిచిందని కొన్నిసార్లు కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరించటానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా ఈ బాండ్ల ఉన్నాయని, సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా బాండ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నల్లి ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు అబ్దుల్బారి, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం రాయ నగర్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ వద్ద ఎన్నికల బాండ్ల వివరాలు వెంటనే అంద జేయాలని కోరుతూ సిపిఎం, సిపిఐ కమిటీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ రఘు మాట్లాడుతూ ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, ఆ సమాచారం అందజే యాలని దేశ అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టు ఆదేశించిందన్నారు. సిపిఎం నాయకులు టీవీ లక్ష్మణ స్వామి, కే వెంకటేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనే యులు, దాసే బాబురావు, ఏసుదాసు తాతబ్బాయి, ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్షులు కొండల బాబు, సిపిఐ నాయకులు పెద్దు వెంకటరత్నం, పెద్దు వాసు దేవరావు, పెద్దు వాసు దేవరావు, కాట్రగడ్డ జోషి,ముక్కామల ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** తక్షణమే ఎన్నికల బాండ్లు వివరాలు సమాచారం అందజేయాలని సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శిబూర. సుబ్రహ్మణ్యం ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ వద్ద ఎన్నికల బాండ్ల వివరాలు వెంటనే అందజేయాలని కోరుతూ సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ ఐ, మచిలీపట్నం కమిటీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ మతిన్, సిపిఐ జిల్లా నాయకులు మోదుమూడి రామా రావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రాజేష్, సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జయరావు కమిటీ సభ్యులు ఎం.డియునస్, సిపిఐ మచిలీపట్నం నియోజకవర్గం కార్యదర్శి లింగం పిలిప్, నాయకులు వై ఈశ్వరరావు, సిపిఎం నాయకులు పి నాగయ్య,ఎంఎ బెనర్జీ,ఈడేరామారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** సుప్రీంకోర్టు ఆదేశాలను మేరకు ఎస్బిఐ యాజమాన్యం ఎన్నికల బాండ్లు లావాదేవీలు వెంటనే తెలపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు వీరమాచినేని జ్యోతి అన్నారు. ఎస్బిఐ విధానాలు నిరసిస్తూ సోమవారం ఉయ్యూరులో స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ ముందు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పవన్ కుమార్, సిపిఎం ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి రాజేష్, సిపిఎం సీనియర్ కామ్రేడ్స్ అన్నే సుబ్బారావు, రత్నం భాస్కరరావు పడాల లక్ష్మణరావు, సిఐటియు నాయకులు తిరువీధుల రమేష్ ప్రసన్న శివ బాచి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడు ఎస్‌బిఐ కార్యాలయం ముందు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల. రంగారావు ఆధ్వర్యంలో దర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలకమిటి సభ్యులు,వి. శివశంకర్, పి.దుర్గారావు, వి.మరియాదాసు, నాయకులు వి. నాగేశ్వరావు, నాంచ రయ్య, వెంకటేశ్వరావు, నాగేశ్వరావు, సాంబశివరావు, సుకేష్, అదిశేషు, సిపిఐ నాయకులు, నాగేశ్వరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖఎదుట ఎన్నికల బాండ్ల వివరాలు అందజేయాలని కోరుతూ సిపిఎం, కాంగ్రెస్ వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు, సిపిఎం సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీర్ రిజ్వాన్, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, సిపిఎం నాయకులు నంద్యాల ప్రభు, వెనిగళ్ళ వసంతరావు, మేడంకి వెంకటేశ్వరరావు, గోళ్ళ సాంబ శివరావు, పెయింటర్ బాబు, బళ్ళ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో చిన్న పాండ్రాక ఎస్బిఐ బ్రాంచ్ ముందు నిరసన నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు లంకదాసుల అజయ్ ఘోష్, సిపిఎం మండల కమిటీ సభ్యులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, సిపిఎం మండల మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు పొదిలి వెంకన్న, బొడ్డు నాగరాజు, శ్యామలరావు, ఎంట్రపాటి శ్యాము తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** ఎస్‌బిఐ ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయాలని గుడివాడ సిపిఎం కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ ఎదుట సిపిఎం నాయకులు, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు పి రజిని, టి లక్ష్మణరావు, ఆర్ కొండ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి ప్రభుదాసు, కోరుమల్లి వెంకటేశ్వరరావు, ఐద్వా నాయకురాలు జివిఎస్ఎన్ కుమారి, పి వీరమ్మ, గోట్రు ఎలీషారావు, వెంకటేశ్వరరావు, లోయ రాధా కోటేశ్వరరావు, మోహన్, రైతు నాయకులు వీరప్పనేని వీరభద్రరావు, జి గోపాల్, యేసయ్యా పాల్గొ న్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** పెనమకూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖఎదుట ఎన్నికల బాండ్ల వివరాలు అందజేయాలని కోరుతూ సిపిఎం నేతలు జుజ్జువరపు యోసేపు, గుడిసె వెంకట సుబ్బారావు, సేలం ప్రకాష్ రావు, మొవ్వ సంగీతరావు, ఈడుపుగంటి డేవిడ్ రాజు, తెల్లాకుల బాజీ తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొని నినాదాలు చేశారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎలక్ట్రోల్ బాండ్లు వివరాలను వెల్లడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి వి లక్ష్మణస్వామి డిమాండ్ చేశారు. సోమవారం తేలప్రోలు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అజ్మీరా వెంకటేశ్వ రరావు, రామ్మోహన్ రావు, సుబ్బారెడ్డి, సాంబశివరావు, పిల్లి రాజారావు, జోజి పాల్గొన్నారు. **పెనమలూరు :** వైయస్సార్ తాడిగడప పోరంకి తూముల సెంటర్లో ఉన్న ఎస్‌బిఐ బ్యాంకు వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు మండలం సిపిఎంకార్యదర్శి .ఉప్పాడ త్రిమూర్తులు, తాడిగడప సిపిఎం పట్టణ కమిటీ నాయకులు ఎస్కే కాసిం, సిపిఎం నాయకులు అన్నవరపు శ్రీనివాసరావు, పండమనేని శ్రీనివాసరావు, సిఐటి యు నాయకులు రాజేశ్వరరావు, ఐద్వా పెనమలూరు మండలం కార్యదర్శి పుసులూరి పాతాళ లక్ష్మి, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు సిహెచ్ భవాని, డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకులు పన్నమనేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.



తాడిగడపలో...


గన్నవరంలో...


గుడివాడలో...


చల్లపల్లిలో...


బంటుమిల్లిలో...


కంకిపాడులో...


ఉంగుటూరులో..



ఉయ్యూరులో...

శ్మాశనవాటిక ఆక్రమణపై నిరాహార దీక్ష

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు పట్టణ క్రైస్తవుల సమాధుల స్థలం దురాక్రమణను నిరసిస్తూ ఉయ్యూరు ఐలో బెనెట్ మెమో రియల్ చర్చ్ సంఘ అధ్యక్షులు పరిమి ఇమ్మానుయేల్ దీపక్ కుమార్ సోమవారం ఆమరణ నిరాహార దీక్షచేపట్టారు. దీక్షకు మద్దతుగా పట్టణంలోని అన్ని క్రైస్తవ సంఘాలు సంఘీభావం తెలిపాయి. బందరు పార్లమెంట్ బీఎస్పీ సమన్వయకర్త దేవరపల్లి దేవమణి స్పందిస్తూ నేటి సమాజంలో ప్రాథమిక హక్కులకు కూడా ఉల్లంఘన జరుగుతుందని, క్రైస్తవ సోదరుల సమాధులను ఆక్రమించడం దుర్మార్గమని హేయమైన చర్య అన్నారు. ఎన్నో ఏళ్లుగా స్మశాన భూమి సమస్య ప్రభుత్వం పరిష్కార దిశగా ఆలోచన చేయకపోవడం శోచనీయమని, ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వ అధికారులు స్పందించాలని దేవామణి డిమాండ్ చేశారు.



ధాన్యం బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-బంటుమిల్లి : రైతులు ధాన్యం అమ్మి దాదాపు రెండు నెలలు దాటుతున్నప్పటికీ ఇంత వరకు ధాన్యం బకాయిలు ఇవ్వకపోవడం దారుణమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు అన్నారు. సోమవారం ఆయన బంటుమిల్లి మండలం గుండా బత్తల ఆంజనేయులు భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కష్ణా జిల్లాలో దాదాపు15 వేల మంది రైతులకు, సుమారు మూడు కోట్ల రూపాయలు ధాన్యం బకాయిలు రావలసి ఉందన్నారు. కావున ప్రభుత్వం వెంటనే రైతులకు కౌలు రైతులకు ఇవ్వవలసిన బకాయిలు రెండు రూపాయలు వడ్డీతో సహా నేరుగా వారి అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. 2020 సంవత్సరం ఏప్రిల్ నెలలో సంభవించిన వడగండ్ల వాన, తుఫాన్ ప్రభావానికి బంటుమిల్లి, కత్తివెన్నుమండలాల్లో దాదాపు 4500 మంది రైతులకు సుమారు మూడు కోట్ల రూపాయలు ప్రభుత్వం ప్రకటించినా ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదని, దానిని కూడా ఇవ్వాలని కోరారు. బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంక దాసుల అజయ్ ఘోష్, రైతు సంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్ధన్‌రావు, సమ్మెట నాంచారయ్య, జన్యావుల కన్నారావు, బొడ్డు నాగరాజు పాల్గొన్నారు.



టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అదేశాల మేరకు శంఖ రావం కార్యక్రమాన్ని సోమవారం గన్న వరం మండల కేసరపల్లి గ్రామంలో నిర్వహించారు. నాయకులు యార్లగడ్డ వెంకట్రావు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం, జనసేన ఉమ్మడిగా ప్రకటించిన మొదటి విడత మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేశారు. కేసరపల్లి కి చెందిన ఏయంసి మాజీ చైర్మెన్ పొట్లూరి బసవరావు, గ్రామ మూడవ సిగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు శొంఠి కిషోర్‌లు టిడిపిలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి యార్లగడ్డ పార్టీలోకి ఆహ్వానించారు. నిమ్మగడ్డ ప్రసాద్ వర్మతో పాటుగా మరో యాభై కుటుంబాలకు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, గన్నవరం మండల టి.డి.పి అద్యక్షులు జాస్తి వెంకటేశ్వరావు, టీడీపీ పార్టీ గ్రామ అధ్యక్షులు పల్లగాని బాలకష్ణ, ప్రధాన కార్యదర్శి మన్నే సుబ్బారావు, జనసేన సాధ్యక్షులు రామకష్ణ, మాజీ జపీటీసీ ముల్పూరి లక్ష్మి ప్రసాద్ పాల్గొన్నారు.



ఫొటో జర్నలిస్టుల క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ క్యాలెండర్-2024ను సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆవిష్కరించారు. కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రింట్ మీడియాలో ఫోటోజర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందన్నారు. అనంతరం ఆయనను అసోసియేషన్ ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెసి డాక్టర్ పి.సంపత్‌కుమార్, ఆర్‌డిఒ వి.శ్రీనివాసరావు, ఎపిపిజెఎ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్.వి.ఎస్.విజయభాస్కరరావు, వి.రూబెన్ బెసాలియల్, సంయుక్త కార్యదర్శి సిహెచ్‌ఐవి.మస్తాన్, ఉపాధ్యక్షుడు ఎన్.సాంబశివరావు, కమిటీ సభ్యులు కెవిఎస్ గిరి, ఎస్.విజయబాబు, ఎం ప్రశాంత్ పాల్గొన్నారు.



ఫొటో జర్నలిస్టుల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

గ్రామపంచాయతీ కార్యాలయం, టి.కొత్తపాలెం
నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2024 తేది : 11-3-2024

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, టి.కొత్తపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2024-25 సం॥నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 15-03-2024వ తేదీ ఉదయం 11.00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంక్ ఆపరేటర్ పనుల నిర్వహణ -2 ఇద్దరు వ్యక్తులు	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపములు రిపేరు పనుల నిర్వహణ	-డిటో-	-డిటో-

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

సం॥ బలగం వెంకటరమణ
పంచాయతీ కార్యదర్శి, టి.కొత్తపాలెం

CHANGE OF NAME

I, **CHOPPAKATLA (CH) GAYATHRI** (Old Name), W/o. **AYYAPU SUJANA SARADHI**, R/o. D.No.31-68, WEST IBRAHIMPATNAM Village and Mandal, NTR District, Andhra Pradesh. Have changed my name before marriage from **CHOPPAKATLA (CH) GAYATHRI** (Old Name), to **AYYAPU GAYATRI**, (New Name) after marriage. Hereafter my name is known as **AYYAPU GAYATRI**.

గ్రామపంచాయతీ కార్యాలయం, రేమాలవారిపాలెం
నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2024 తేది : 11-3-2024

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, రేమాలవారిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2024-25 సం॥నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 15-03-2024వ తేదీ ఉదయం 11.00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంక్ ఆపరేటర్ పనుల నిర్వహణ	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపములు రిపేరు పనుల నిర్వహణ	-డిటో-	-డిటో-
3.	పంచాయతీ స్వీపరు	-డిటో-	-డిటో-

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

సం॥ బలగం వెంకటరమణ
పంచాయతీ కార్యదర్శి, రేమాలవారిపాలెం

గ్రామ పంచాయతీ కార్యాలయం, చిన అవుటపల్లి,
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా
టెండరు ప్రకటన

ఆర్ఓసి నెం: 5/2024 ది.11-3-2024

కృష్ణాజిల్లా గన్నవరం మండలం చిన అవుటపల్లి పంచాయతీలో ది.27-03-2024వ తేదీ ఉదయం 11 గంట వరకు ఈ దిగువ తెలిపిన పనులకు కాంట్రాక్టు లేబర్ పద్ధతిలో పనులు చేయుటకు టెండర్లు కోరడమైనది. ది.01-04-2024 నుండి 31-3-2025 వరకు 1 సంవత్సర కాలం పనులు చేయుటకు పంచాయతీ కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. రాబడిన టెండర్లు అదే రోజు 12 గంటకు హాజరైన టెండర్‌దార్ల సమక్షంలో తెరవబడును. టెండర్ షరతులు, ఇతర వివరాలకు కార్యాలయం పని చేయువేళలో తెలుసుకోవలెను.

వ.నెం	పని వివరములు	కావాల్సిన వారు...	ధరావత్తు
1.	మంచినీటి ట్యాంకు ఆపరేటర్	ఒకరు	రూ.500
2.	పారిశుధ్య పనులకు	11 మంది	ఒక్కొక్కరికీ రూ.500
3.	ఎలక్ట్రిషియన్ పనులకు	ఒకరు	రూ.500
4.	మంచినీటి చెరువు కాపలాకు	ఒకరు	రూ.500

పంచాయతీ కార్యదర్శి నోట్: పంచాయతీలో నగదు నిల్వలను బట్టి చెల్లింపులు ఉంటాయి.

సం॥ గోగులమూడి విజయలక్ష్మి, సర్పంచ్
సం॥ సీను వనేష్, కార్యదర్శి, చిన అవుటపల్లి పంచాయతీ

గ్రామ పంచాయతి కార్యాలయము, ముస్తాబాద
టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. 32/2024 తేది: 11-3-2024

కృష్ణాజిల్లా గన్నవరం మండలం ముస్తాబాద పంచాయతీలో ది.18-03-2024వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ దిగువ తెలిపిన పనులకు కాంట్రాక్టు పద్ధతిలో నియమించుటకు సీల్డు టెండర్లు కోరడమైనది. ది.01-04-2024 నుండి 31-3-2025 వరకు 1 సంవత్సర కాలం పనులు చేయుటకు పంచాయతీ కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. రాబడిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండర్‌దార్ల సమక్షంలో తెరవబడును. టెండరుదార్లు నిర్ణయించిన ధరావత్తు సొమ్ము ముందుగా చెల్లించి సదరు రశీదును జతపర్చి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు నిరాకరించబడును. టెండర్ షరతులు, ఇతర వివరాలకు కార్యాలయం పని చేయువేళలో తెలుసుకోవలెను.

వ.నెం.	పని వివరాలు	కావాల్సిన వారు	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణ	2 (ఇద్దరు)	ఒక్కొక్కరికి రూ.1000/-
2.	పారిశుధ్య పనులకు	16 మంది	ఒక్కొక్కరికి రూ.1000/-
3.	ఎలక్ట్రీషియన్ పనులకు	2 (ఇద్దరు)	ఒక్కొక్కరికి రూ.1000/-

నోట్ : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయతీ నిల్వలను బట్టి చెల్లింపులు ఉండును.

సం॥ కలపాల లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, ముస్తాబాద.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 6వ అదనపు జిల్లాజడ్జి వారి కోర్టులో
I.A. 333/23, I.A. 334/23, I.A. 335/23, I.A. 336/23 in O.S. 71/16

Between;
వై.ఎన్.వి.కె. శ్రీనివాస్ (డైడ్) & అదర్స్
....పిటీషనర్స్ / ప్రొపోజుడు పార్టీస్
మరియు
పెదమల్లు నారాయణ & అదర్స్
.... రెస్పాండెంట్స్ / డిఫెండెంట్స్

టు,
1వ రెస్పాండెంట్ / డిఫెండెంట్ :
పెదమల్లు నారాయణ వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం. 48, మారుతీకాలనీ, పటమట, విజయవాడ.

పై నెంబరు I.A. 333/23, I.A. 334/23, I.A. 335/23, I.A. 336/23 in O.S. 71/16 లో 1వ రెస్పాండెంట్/డిఫెండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం ది.21-03-2024నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 21-03-2024

మచిలీపట్నం
ది.05-03-2024

సోడిశెట్టి బాలాజీరావు
న్యాయవాది.

IN THE COURT OF THE HON□BLE PRL. SENIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
HMOP No. 189/2021

Between;
Koya Ranjith kumar @ Ranjith Reddy ..... Petitioner
And
Smt. Koya Sai Kumari @ Shashi ... Respondent

Public Notice / Summons

Respondent : Smt. Koya Sai Kumari @ Shashi, W/o Ranjith Kumar @ Ranjith Reddy, Age. 38, Occ. House wife, R/o C/o Karri Simhadri, K.V.V. College Back Side, Malya Bazar, Vijayawada, Krishna District. Andhra Pradesh State.

ఇందుమూలంగా Koya Sai Kumari @ Shashi గారికి తెలియజేయునది ఏమనగా, మీ పై Koya Ranjith kumar @ Ranjith Reddy గారు HMOP No. 189/2021 కేసు వేయడం జరిగింది. మీరు కోర్టు నుండి వచ్చే సమన్లు తీసుకోని కారణంగా కోర్టువారు మీకు న్యూస్‌పేపర్ ద్వారా సమన్లు పంపించడం జరుగుతుంది. కావున మీరు ది. 16-4-2024 ఉదయం 10-30 గం.లకు మీరుగాని, మీ లాయరుగారు గానీ కోర్టుకు హాజరు కాగలరు. లేనియెడల కోర్టువారు మీపై పరోక్షంగా కేసు తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)

విజయవాడ.
ది.12-3-2024

బి.రవికుమార్ నాయక్, బి.ఎ., ఎల్ఎల్.బి.,
అడ్వకేట్, ఇల్లెందు,
భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా.
సెల్ : 9849377515, 9866199707

గ్రామపంచాయతీ కార్యాలయం, ఈలచెట్ల దిబ్బ
నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2024 తేది : 11-3-2024

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, ఈలచెట్ల దిబ్బ గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2024-25 సం॥నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 15-03-2024వ తేదీ ఉదయం 11.00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంక్ ఆపరేటర్ పనుల నిర్వహణ	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపముల రిపేరు పనుల నిర్వహణ	-డిటో-	-డిటో-

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

సం॥ బలగం వెంకటరమణ
పంచాయతీ కార్యదర్శి, ఈలచెట్లదిబ్బ

గ్రామపంచాయతీ కార్యాలయం, మత్రిపాలెం
నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2024 తేది : 11-3-2024

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, మత్రిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2024-25 సం॥నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 15-03-2024వ తేదీ ఉదయం 11.00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంక్ ఆపరేటర్ పనుల నిర్వహణ	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపముల రిపేరు పనుల నిర్వహణ	-డిటో-	-డిటో-

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

సం॥ బి.వెంకటరమణ
పంచాయతీ కార్యదర్శి, మత్రిపాలెం

గ్రామపంచాయతీ కార్యాలయం, కొండపావులూరు
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

ఆర్.ఓ.సి. నెం.1/2024 **టెండరు ప్రకటన** తేది : 11-03-2024

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, కొండపావులూరు గ్రామపంచాయతీ యొక్క మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణకు కాంట్రాక్టు పద్ధతిపై ది. 1-4-2024 నుండి 31-3-2025 వరకు పనిచేయుటకు 5 సిబ్బంది అవసరమై వున్నది. కావున 27-3-2024వ తేదీన సీల్డు టెండర్లు ఉదయం 11.30 గం.లకు స్వీకరించి అదేరోజు మధ్యాహ్నం 2.00 గం.లకు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పోస్టు పేరు	సంఖ్య	ధరావత్తు
1.	ట్యాంకు ఆపరేటర్లు	2	రూ.500
2.	ఎలక్ట్రీషియన్	1	రూ.500
3.	స్వీపరు	2	రూ.500
4.	బెంచీలు కొనుగోలు నిమిత్తం	50	రూ.500

గమనిక:- మిగతా వివరములకు గ్రామ కార్యదర్శి గారిని సంప్రదించి తెలుసుకోగలరు.

సం॥ సీను వనేష్,
పంచాయతీ కార్యదర్శి,
కొండపావులూరు గ్రామపంచాయతీ

గ్రామపంచాయతీ కార్యాలయం, గోపవరపుగూడెం
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

ఆర్.ఓ.సి. నెం.2/2024 **టెండరు ప్రకటన** తేది : 11-03-2024

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, గోపవరపుగూడెం గ్రామపంచాయతీ యొక్క మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణకు కాంట్రాక్టు పద్ధతిపై ది. 1-4-2024 నుండి 31-3-2025 వరకు పనిచేయుటకు 4 సిబ్బంది అవసరమై వున్నది. కావున 27-3-2024వ తేదీన సీల్డు టెండర్లు ఉదయం 10.30 గం.లకు స్వీకరించి అదేరోజు మధ్యాహ్నం 1.00 గం.లకు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పోస్టు పేరు	సంఖ్య	ధరావత్తు
1.	ట్యాంకు ఆపరేటర్లు	1	రూ.500
2.	ఎలక్ట్రీషియన్	1	రూ.500
3.	స్వీపరు	1	రూ.500
4.	ఆర్.ఓ. ప్లాంట్ ఆపరేటర్	1	రూ.500

గమనిక:- మిగతా వివరములకు గ్రామ కార్యదర్శి గారిని సంప్రదించి తెలుసుకోగలరు.

సం॥ సీను వనేష్,
పంచాయతీ కార్యదర్శి,
గోపవరపుగూడెం గ్రామపంచాయతీ

గ్రామపంచాయతీ కార్యాలయం, తలగడదీవి
నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా.
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. నిల్/2024 తేది : 11-3-2024

కృష్ణాజిల్లా, నాగాయలంక మండలం, తలగడదీవి గ్రామపంచాయతీ కార్యాలయంనకు 2024-25 సం॥నకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింద పనులు చేయుటకుగాను ది. 15-03-2024వ తేదీ ఉదయం 11.00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు మరలా అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పనివేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంక్ ఆపరేటర్ పనుల నిర్వహణ	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ.1,000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపములు రిపేరు పనుల నిర్వహణ	-డిటో-	-డిటో-

గమనిక : 1) గతంలో గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

సం॥ బలగం వెంకటరమణ
పంచాయతీ కార్యదర్శి, తలగడదీవి

నాణ్యమైన పాల ఉత్పత్తులను అందించడం అభినందనీయం

- తానా అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు



పాలి ఉత్పత్తుల తయారీని వివరిస్తున్న చైర్మన్ చలసాని ఆంజనేయులు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: అంతర్జాతీయ సాంకేతికతతో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పాల ఉత్పత్తులను తయారు చేస్తున్న కృష్ణా మిల్క్ యూనియన్ అభినందనీయమని తానా అధ్యక్షుడు నిరంజన్ వృంగవరపు కొనియాడారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని కామధేను(విజయ) పాల ఉత్పత్తుల ఫ్యాక్టరీని తానా సభ్యులు, నాట్స్ మాజీ చైర్మన్లతో కలిసి ఆయన పరిశీలించారు. పాల సేకరణ, పెరుగు, వెన్న, నెయ్యి లాంటి ఉత్పత్తుల తయారీని, అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాల కోసం ల్యాబ్లో చేస్తున్న పరీక్షలను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరిశుభ్రమైన వాతావరణంలో అంతర్జాతీయ యంత్ర పరికరాలతో పాల ఉత్పత్తులను తయారు చేయడం ప్రత్యేకించి అతితక్కువ కాలంలో ఫ్యాక్టరీని స్థాపించి ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకురావడంలో చైర్మన్ చలసాని ఆంజనేయులు కషి కళ్లకుకట్టినట్లు కనడుతుందన్నారు. పూర్తి అటోమేషన్ టెక్నాలజీతో అతి తక్కువ వ్యయంతో అత్యంత నాణ్యతా ప్రమాణాలతో పాల ఉత్పత్తులను తయారు చేయడంలో స్వీడన్ లాంటి దేశాల ధీటుగా మన దేశంలో సహకారరంగంలో సాధించడం నిజంగా పాడిరైతులకు గర్వకారణమన్నారు. ల్యాబ్లోని సాంకేతికను పరిశీలించిన వారు ఇంత హైఎండ్ టెక్నాలజీతో నాణ్యతా పరమైన జాగ్రత్తలు తీసుకోవడం అద్భుతమన్నారు. పాడిరైతు కుటుంబాలకు అండగా నిలచేలా వినూత్న పథకాలతో రూ.600 కోట్ల టర్నోవర్ను రూ.1200 కోట్లకు పెంచడంలో చైర్మన్ చలసాని చేసిన కషి నిరుపమానమన్నారు. తదనంతరం పాల ఉత్పత్తులైన గులాబీమ్, జున్నులను రుచిచూసిన వారు అమోఘమని కొనియాడారు. తానా అధ్యక్షుడు, సభ్యులు, నాట్స్ మాజీ చైర్మన్ తదితర ప్రముఖులను చైర్మన్ చలసాని ఆంజనేయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాట్స్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుత్తికొండ, తానా ఫౌండేషన్ ట్రస్టీ సురేష్ పుట్టగుంట, తాతినేని మధు, గొట్టిపాటి వెంకటరామకష్ణప్రసాద్, మణిధర్, గుత్తికొండ సుభాస్చంద్రబోస్, తదితరులతో పాటు ప్లాంట్ మేనేజర్ సరిత, సిబ్బంది పాల్గొన్నారు.



మహిళలకు సన్మానం

పెనమలూరు : తాడిగడప మున్సిపాలిటీ కార్మిక నగర్-1లో కార్మికుల కార్యాలయంలో మహిళలను ఐద్వా ఆధ్వర్యంలో సన్మానించారు. అంగన్వాడి పెనమలూరు మండలం నాయకురాలు లక్ష్మీ ప్రసన్న, స్థానిక మహిళా సంఘం సీనియర్ నాయకురాలు నారిన సూర్యవతి, వైయస్సార్ తాడిగడప మున్సిపాలిటీ కార్మిక నాయకురాలు కంచర్ల పద్మ, బ్యాంక్ ఎంప్లాయిస్ మహిళా నాయకురాలు సిహెచ్ లక్ష్మిలను సన్మానించారు. ముందుగా ఐద్వా మహిళా సంఘం జెండాని సీనియర్ మహిళా నాయకురాలు నారిన సూర్యవతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా ఐద్వా . మహిళా సంఘం కార్యదర్శి జ్యోతి,పెనమలూరు మండలం ఐద్వా మహిళా సంఘం కార్యదర్శి పుసులూరి పాతాళ లక్ష్మి, సిహెచ్ భవాని. దిసరీ రవణమ్మ. కాట్రగడ్డ నాగమణి, విసం రవణమ్మ,. ఉప్పాడ ఈశ్వరి. టి లావణ్య మహిళలు పాల్గొన్నారు.

అంబటి బ్రాహ్మణయ్య కాంస్య విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-కోడూరు : అంబటి బ్రాహ్మణయ్య జీవితం ప్రతి ఒక్కరి కూడా ఆదర్శనీయమని శాసనమండలి చీఫ్ విప్, మాజీ పార్లమెంట్ సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం భవానిపురం అంబటి బ్రాహ్మ ణయ్య వారధి వద్ద నూతనంగా నిర్మించిన దివంగత నేత, మచిలీపట్నం పార్లమెంటు మాజీ సభ్యులు అంబటి బ్రాహ్మణయ్య కాంస్య విగ్రహాన్ని ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబులు ఆవిష్కరించారు. బ్రాహ్మణయ్య కుమారుడు అంబటి శ్రీహరి ప్రసాద్, కష్ణ, గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, సింహాద్రి రమేష్ బాబు తనయుడు సింహాద్రి వికాస్, కోడూరు, అవనిగడ్డ, జెడ్పిటిసి సభ్యులు యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించకపోతే ఉద్యమం ఉధృతం

- కళాకారులు నిరసన ధర్నా
- కలెక్టర్ ఎస్ డిల్లీరావుకు వినతిపత్రం అందజేత



ధర్నా చేస్తున్న కళాకారులు

ప్రజాశక్తి-విజయవాడ : దీర్ఘకాలంగా నిలిచిపోయిన పెండింగ్ బకాయిలను సత్వరమే విడుదల చేయించాలని కోరుతూ స్థానిక ధర్నా చౌక్‌లో రాష్ట్ర స్థాయిలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావును కలెక్టరేట్‌లో కలిసి కళాకారుల సంఘం నేతలు, మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్, ప్రజానాట్యమండలి కళాకారుల సంఘం నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు బబ్బెళ్లపాటి శ్రీగోపాలకృష్ణసాయి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం నాయకులు చింతా వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు గాద్దె సుబ్బారెడ్డి, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు జివి రంగారెడ్డి, పి రంగనాయకులు, ఆచంట బాలాజీ నాయుడు, చింతకాయల చిట్టిబాబు, గోళ్ల నారాయణరావు, డి రంగారావు, హజరత్తయ్య, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి పైపులైను ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని ఆర్టీసీ కాలనీవాసుల కలను గ్రామపంచాయతీ నెరవేర్చింది. గ్రామ సర్పంచ్ గో రుముచ్చు ఉమా మంచినీటి పైపులైను సోమవారం ప్రారంభించడం ద్వారా ఆ కాలనీవాసుల మంచినీటి సమస్య పరిష్కారం అయింది. ఇప్పటివరకు వారికి తాగునీరు లేకపోవడంతో ఇబ్బందులు పడటంతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లి మంచినీళ్లు తెచ్చుకోవడం, బోరు వాటర్ పైనే ఆధారపడేవారు. ఇటీవల పంచాయతీ వారు ఎమ్మెల్యే రమేష్ బాబు సూచనల మేరకు గ్రామ పంచాయతీవారు దష్టిసారించి ఆ ప్రాంతానికి మంచినీటి పైపులు ద్వారా మంచినీరు అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు, గ్రామ సర్పంచ్ ఉమాకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

నీటిపారుదల శాఖ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయలంక మండల పరిధిలోని మర్రిపాలెం గ్రామంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ డివి సౌత్ సెక్షన్ నూతన కార్యాలయం భవనాన్ని సోమవారం ఎమ్మెల్యే రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని అభివద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ఎంతగానో కషి చేస్తున్నారన్నారు. కృష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు భోగాది శేషగిరిరావు, కాపు కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మద్ది చిన్న, ఇరిగేషన్ డి ఈ రవికిరణ్, అవనిగడ్డ పిఎసిఎస్ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'వైఎస్సార్ చేయూత' చెక్కులు అందజేత



అవనిగడ్డ మండలంలో చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ రమేష్‌బాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మహిళా సాధికారత సాధించడమే జగనన్న లక్ష్యం అని, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు స్పష్టం చేశారు. సోమవారం వైసిపి కార్యాలయం వద్ద నాలుగో విడత మండలంలోని 1499 మంది లబ్ధిదారులకు రూ. 2.81 కోట్ల చేయూత చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు నలకుర్తి రమేష్, పార్టీ నియోజకవర్గం అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు :** వైయస్సార్ చేయూతతో మహిళలు ఆర్థిక అభివద్ధి సాధించ వచ్చుని స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. సోమవారం వైయస్సార్ చేయూత నాలుగో విడత కార్యక్రమాన్ని స్థానిక మానవ వనరుల కేంద్రం వద్ద వెలుగు ఏరియా కోఆర్డినేటర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ కోడూరు మండల వ్యాప్తంగా 2494 మందికి 4,67,62,500 రూపా యలను వైయస్సార్ చేయూత ద్వారాఅందిం చామ న్నారు. ఈ కార్యక్రమంలో దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జడ్పిటిసి సభ్యులు యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ వెన్న షైనీ, అవనిగడ్డ జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనా రాయణ, ఎంపీడీవో ఆర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ మండలంలోని పలు అభివద్ధి కార్యక్రమాలలో సోమవారం పాల్గొన్నారు. వల్లూరుపాలెంలో జగనన్న లేఔట్లను పరిశీలించిన అనంతరం, చాగంటిపాడు బద్దిరాజుపాలెం గ్రామాల్లో సిసి రోడ్లు ప్రారంభించారు. తోట్లవల్లూరు గ్రామంలో నాడు నేడు కింద నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన అనంతరం రొయ్యూరులో పిఎసిఎస్ గోడౌను కూడా ప్రారంభించారు. తోట్లవల్లూరు లో వైఎస్ఆర్ చేయూత నాలుగో విడత చెక్కుల పంపిణీ, వాలంటీర్లకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి ఎంపీపీ ఈడుపుగంటి రాజామణి ఏపీఎం కష్ణంరాజు తదితరులు పాల్గొ న్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో వైయస్సార్ చేయూత కార్యక్రమంలో పెడన వైసిపి అభ్యర్థి ఉప్పాల రాము, జడ్పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక పాల్గొన్నారు. అనంతరం మహిళలకు చేయూత చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి ఎంపీపీ వెలివిల చిన్నబాబు, జడ్పిటిసి మలిశెట్టి వెంకటరమణ, మండల కన్వీనర్ సుజ్ఞానం మహేష్, వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు, వైస్ ఎంపీపీ వడిమి చిన్నారిబాబు, బొర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు

'బాబు ష్యూరిటీ' కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం మండలంలోని బుద్దాల పాలెం, బోర్రపోతు పాలెం గ్రామాల్లో సోమవారం మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం , జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం వక్కలగడ్డకు చెందిన పాస్టర్ బేతపూడి తిమోతి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి దాతలు సహాయం అందించారు. క్రైస్ట్ అంబాసిడర్ గ్రూప్ నిర్వాహకులు అత్తమూరి శ్యాంబాబు, గుడిసేవ ప్రదీప్ కుమార్ తిమోతి కుటుంబానికి ప్రకటించిన రూ.65 వేలు ఆర్థిక సహాయాన్ని చల్లపల్లి ఎస్ఐ సీహెచ్.చిన్నబాబు బాధిత కుటుంబానికి సోమ వారం అందజేశారు. ఎస్సై చిన్న బాబు కూడా తన వంతు సాయం అందించారు. పాస్టర్లు ఎన్.ప్రేమ కుమార్, గోల్కొండ డేవిడ్, సుందర్ సింగ్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయొద్దు

ప్రజాశక్తి - గుడివాడ : నవ మాసాలు కని పెంచి పోషించిన తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయకుండా వారికి తోడు నీడగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం స్థానిక మందపాడులోని నిరాశ్రయుల కేంద్రంలో మెప్మా ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వృద్ధులను ప్రతి ఒక్కరు ఆదరించాలన్నారు. మెప్మా పిడి విజయలక్ష్మీ వాటర్ కూలర్‌ను ఈ ఆశ్రమానికి అందజేయడం అభినందనీయమన్నారు. డాక్టర్ కె.జియారాణి, పట్టణ సమైక్య అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మీ, జి.ఎస్ సుజాత పాల్గొన్నారు.

వెనిగండ్ల రాముకు స్వాగతం

ప్రజాశక్తి-గుడివాడ రూరల్: తెదేపా ప్రభుత్వంలో మాదిగ, మాదిగ ఉపకులాలకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వెనింగడ్ల రాము పేర్కొన్నారు. సోమవారం రాత్రి మల్లాయపాలెం పంచాయతీ పరిధిలోని ఆలంకృత ఫంక్షన్ హాలులో మన కోసం-మన అందరి కోసం అంటూ మాదిగల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తొలుత రాముకు నాయకులు కంచర్ల సుధాకర్ వారి బృందం ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్, జగజ్జీవనరామ్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యకమ్రంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ పిన్నమనేని పూర్ణ వీరయ్య చౌదరి (బాబ్జి), జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, కొడాలి రామరాజు, అద్దంకి ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.



జిఓ అమలు చేసి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ జెడికి, కలెక్టర్లకు ఎపిడబ్ల్యుజెఎఫ్ వినతి

ప్రజాశక్తి - విజయవాడ : ప్రభుత్వం జారీ చేసిన జిఒను అమలు చేసి జర్నలిస్టులకు మూడు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) ఆధ్వర్యాన రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. విజయవాడలోని ఐ అండ్ పిఆర్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం జాయింట్ డైరెక్టర్ కస్తూరిని ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, నగర అధ్యక్ష కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్‌పిలకు వినతిపత్రాలు సమర్పించినట్లు నేతలు వివరించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని జెడిని కోరారు. దీనిపై జెడి కస్తూరి స్పందిస్తూ ఈ మూడు అంశాలపై ఆర్థిక శాఖకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని తెలిపారు. అక్కడి నుండి క్లియరెన్స్ రావాల్సి ఉందన్నారు.

ఎన్‌టిఆర్, కృష్ణా కలెక్టర్లు, పోలీసు అధికారులకు వినతిపత్రాలు

జర్నలిస్టుల సమస్యలపై ఎపిడబ్ల్యుజెఎఫ్ విజయవాడ నగర కమిటీ, కృష్ణాజిల్లాల కమిటీ ఆధ్వర్యాన కూడా అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. విజయవాడలోని కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావును కలిసి జర్నలిస్టులకు మూడు సెంట్ల ఇళ్ల స్థలాలు, ది విజయవాడ వర్కింగ్ జర్నలిస్ట్స్ మ్యూచివల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీకి విజయవాడ రూరల్ మండలం నున్నలో జర్నలిస్టులకు మంజూరు చేసిన స్థలాన్ని స్వాధీనం చేయాలని కోరారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ సిసిని కలిసి జర్నలిస్టుల సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకటరావు, జి.ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు గోరంట్లప్ప, నగర అధ్యక్ష కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎంబి.నాథన్, నాయకులు వి.హెచ్.రాజు, హరిప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మచిలీపట్నంలోని కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో కలెక్టర్ పి.రాజబాబును, కృష్ణాజిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం అస్మీను నేతలు కలిసి జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జె.వెంకటప్పయ్య, వై.శ్రీనివాసరావు, నాయకులు డిఎస్ఆర్‌వి ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, కె.జాకబ్ తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టులపై దాడుల నివారణకు కమిటీని నియమించాలని, జర్నలిస్టుల ఆరోగ్య బీమా పథకం కొనసాగించాలని నేతలు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో కమిటీలు ఇప్పటికే జాబితాలను తయారు చేశారని, ఫిబ్రవరిలో మరోవారం రోజులు అవకాశం కల్పించినందున మరికొంత మంది జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేశారని, ఈ నేపథ్యంలో తుది జాబితాను తయారు చేసి వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు. జాబితాల్లోని జర్నలిస్టులకు ఆయా మండలాలు, జిల్లా కేంద్రాల్లో ఎంతభూమి అవసరమో అంచనాలు తయారుచేసి అందుబాటులో ఉన్న భూమి వివరాలను సేకరించాలని పేర్కొన్నారు. భూమి అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ధరను నిర్ణయించాలని, జర్నలిస్టులు ఎంతమొత్తం, ఎప్పటిలోగా చెల్లించాలో కమిటీలు నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులపై దాడుల నిరోధానికి రాష్ట్ర ప్రభుత్వం హోంమంత్రి నేతత్వంలో వెంటనే హైపవర్ కమిటీని నియమించాలని కోరారు. దాడుల నివారణకు విది.నిర్వహణలో ఉండే ప్రభుత్వ ఉద్యోగులకు ఎటువంటి రక్షణ ఉంటుందో అటువంటి చట్టబద్ధమైన రక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈనెల 31వ తేదీతో జర్నలిస్టుల ఆరోగ్యబీమా పథకం గడువు ముగిసిపోతుందని, దానిని కొనసాగింపునకు ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్లు స్పందిస్తూ నిధులు రాగానే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు.



ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పిస్తున్న ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు





షోరూమ్‌ను ప్రారంభిస్తున్న సినీనటి కామ్న జెఠ్మలానీ

శ్రీ గోపాల్ జ్యూయలరీ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రముఖ కథానాయకురాలు కామ్న జెఠ్మలానీ నగరంలో సందడి చేశారు. సూర్యారావుపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గోపాల్ జ్యువెలర్స్‌ను సోమవారం ఆమె లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం షోరూంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల బంగారు ఆభరణాలను తిలకించడంతో పాటు వాటిని ధరించి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోపాల్ జ్యూయలర్స్‌లో బంగారు ఆభరణాల మోడల్స్ చాలా బాగున్నాయన్నారు. తయారీదారులే నేరుగా బంగారు ఆభరణాలను విక్రయించడం వ్యాపార రంగంలో ఇది ఒక శుభపరిణామని తెలిపారు. షోరూమ్ అధినేత గోపాల్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో ప్రథమంగా తామే బంగారు నగలను తయారు చేసి వాటిని నగరవాసులకు విక్రయిస్తున్నామని తెలిపారు. షోరూం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 25 వ తేదీ వరకు తరుగు, మజూరీపై ఆఫర్ అందిస్తున్నామని ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

విఎంసి స్పందనకు 19 అర్జీలు

ప్రజాశక్తి-విజయవాడ: నగరపాలక సంస్థ ప్రథమ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 19 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ పరిధిలోని సమస్యలను అర్జీ రూపంలో కార్పొరేషన్ అధికారులకు సమర్పించగా సంబంధిత అధికారులు ఆ సమస్యకు సత్వర పరిష్కారం అందిస్తామని అన్నారు.

వ్యాపారాభివృద్ధిపై అవగాహనా కార్యక్రమాలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: టాటా ప్లే సంస్థ, ఎఫ్‌టిసి సంస్థలు సంయుక్తంగా వ్యాపార అవకాశాలపై వివిధ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు వ్యాపారాభివృద్ధికి తగిన విధంగా సూచనలు అందిస్తున్నట్లు బయోటెక్నాలజీ కంపెనీ బయోకాన్ సంస్థ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ అన్నారు. నగరంలోని టాటా ప్లే సంస్థ కార్యాలయంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా హర్ ఘర్ స్టార్టప్ నూతన వ్యాపారాభివృద్ధిపై ఆమె మాట్లాడారు. ముఖ్యంగా తొలుత తాను వ్యాపార సంస్థ ప్రారంభించినపుడు ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు గురించి తెలియచేశారు. ఆతరువాత ఎటువంటి చర్యలు తీసుకున్నది తెలియచేశారు. ఈకార్యక్రమాన్ని టాటా ప్లేలో ప్రత్యేకంగా ప్రసారం చేసి యువతకు, నూతంగా స్టార్టప్ వ్యాపారం ప్రారంభించే వారికి అనువైన విధంగా ఉండే విధంగా తెలియచేసినట్లు తెలిపారు.

జర్నలిస్టుల పేరుతో లారీడ్రైవర్ వద్ద డబ్బులు దోపిడీ

ప్రజాశక్తి-భవానీపురం: విలేకరులమంటూ ముగ్గురు యువకులు ఓ లారీ డ్రైవర్‌ను బెదిరించి అతని వద్ద ఉన్న రూ.2 వేలు దొంగిలించిన సంఘటన భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హైదరాబాద్ నుండి ఏలూరుకు చికెన్ వేస్ట్‌ను తరలిస్తున్న లారీడ్రైవర్‌ను శనివారం గొల్లపూడి సమీపంలో కారులో వచ్చిన ముగ్గురు వ్యక్తులు అడ్డగించారు. విలేకరులమంటూ రూ.15 వేలు డిమాండ్ చేశారు. అంత ఇవ్వలేనని చెప్పడంతో డ్రైవర్ వద్ద ఉన్న రూ.2 వేలను బలవంతంగా లాక్కొని పారిపోయారు. లారీ డ్రైవర్ భవానీపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా నిందితులు కటారి వెంకన్న, కలసాని వెంకన్న బాబు, మహేష్‌బాబులను పోలీసులు అదివారం అరెఉస్ట చేసి రిమాండ్‌కు తరలించారు.

మామిడి రైతులను ఆదుకోండి

అధికారులకు రైతు, కౌలు రైతు సంఘాల వినతి

ప్రజాశక్తి-విజయవాడ: ఈ ఏడాది నల్లతామర పురుగు సోకి 90 శాతం మామిడిపంట దెబ్బతిందని, రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఎపి రైతు సంఘం, పండ్ల తోటల రైతు సంఘం, కౌలురైతు సంఘం నాయకులు ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ మేరకు వ్యవసాయశాఖ కమిషనర్‌కు, ఎన్‌టిఆర్ కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన స్పందనలో జిల్లా కలెక్టర్ డిల్లీరావుకు బాధిత రైతులతో కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై కేశవరావు, ఎన్‌టిఆర్ జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పగడాల వీరాంజనేయులు మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా మామిడి తోటలు ఉన్నాయని, ఈ నెల 7వ తేదీన గంపలగూడెం, తిరువూరు, విస్సన్నపేట, ఎ.కొండూరు, రెడ్డిగూడెం, మైలవరం ప్రాంతాల్లో రైతు సంఘం ప్రతినిధుల బృందం పర్యటించి మామిడి రైతుల స్థితిగతులు పరిశీలించిందన్నారు. నల్ల తామర పురుగు సోకి 90 శాతం మామిడి పంట పూర్తిగా దెబ్బతిందన్నారు. గత మూడు సంవత్సరాలుగా మామిడికి గులాబీ రంగు పురుగు, తామర పురుగు, ముడి పుచ్చు ,వ్యాధులు సోకి పూతనల్లగా మాడిపోయి దిగుబడులు లేక మామిడి రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన పంటలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తామని ప్రకటించిందని, నేటికీ అమలయ్యే పరిస్థితి లేదని అన్నారు. మామిడి సోకే చీడపీడలపై ఉద్యానవన శాఖ కనీసం రైతుల్లో అవగాహన కల్పించే ప్రయత్నం చేయడం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో మామిడి తోటలకు పంటల బీమా సౌకర్యం కల్పించడంతో పాటు మామిడి రైతులకు ఉచిత బోర్లు పథకం అమలు చేయాలని కోరారు. అలాగే ఎకరానికి 50 వేల నష్టపరిహారం చెల్లించాలని, మామిడికి సోకే తెగుళ్ల నివారించడానికి ఉద్యానవన శాఖ రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లాలో దెబ్బతిన్న మామిడి నష్టంపై అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, పండ్ల తోటల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెరుకు వీరారెడ్డి, కౌలురైతుల సంఘం జిల్లా అధ్యక్షులు గువ్వల సీతారామిరెడ్డి, నాయకులు మాధవరెడ్డి, సత్యనారాయణరెడ్డి, జి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయశాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నేటి నుండి ఒంటి పూట బడులు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : ఈ నెల 12 నుండి రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న సందర్భంగా రాష్ట్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలకు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1.30 వరకు మాత్రమే పని చేస్తాయని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమామ్ బాషా తెలిపారు. ఈ నెల 12 నుండి ఏప్రిల్ 10వ తేదీ వరకు ఒంటి పూట బడులు ఉంటాయని తెలిపారు.

మహిళలకు సత్కారం

ప్రజాశక్తి-కంచికచర్ల: గండేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయురాళ్ళను యూటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని హైస్కూల్లో పనిచేస్తున్న మార్కపూడి గ్రేస్ మణి, జెర్రిపోతుల జ్యోతి లను సోమవారం పాఠశాలలో యూటియఫ్ మండల అధ్యక్షుడు మెరుగు రామారావు, ప్రధాన కార్యదర్శి కొండ్రు పుల్లారావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పరిమి రవి కుమార్, సిబ్బంది రాంబాబు పాల్గొన్నారు.

